



T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com

: akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష దైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121

చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సిరెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 08 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00



## ఉగ్రవాదులను ఊరికే వదలం

- తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్


(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాట కులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు.పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయ కులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమనిఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర

2లో

# టర్కీలో భూకంపం

- ఇళ్ల నుంచి పరుగు తీసిన ఇస్తాంబుల్ వాసులు
- టర్కీలో 6.2 తీవ్రతతో భూకంపం
- ప్రధాన నగరం ఇస్తాంబుల్‌లో కంపించిన భూమి
- ఇస్తాంబుల్‌కు నైరుతి దిశలో 40 కి.మీ దూరంలో భూకంప కేంద్రం
- బల్గేరియా, గ్రీస్, రొమేనియాలలో కూడా ప్రకంపనలు




టర్కీ,ఏప్రిల్ 23 :టర్కీలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 6.2 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఆ దేశ అత్యవసర నిర్వహణ సంస్థ (ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఇస్తాంబుల్‌లో బలమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం, ఇస్తాంబుల్ నగరానికి నైరుతి దిశగా సుమారు 40 కిలోమీటర్ల దూరంలో, భూమికి 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉంది.భూకంప తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇస్తాంబుల్ వాసులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. టర్కీతో పాటు పొరుగున ఉన్న బల్గేరియా, గ్రీస్, రొమేనియా దేశాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. సహాయక బృందాలు అప్రమత్తమై పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 2023 ఫిబ్రవరిలో సంభవించిన పెను భూకంప విషాదం నుంచి టర్కీ పూర్తిగా తేరుకోలేదు. అప్పుడు 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం దేశంలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. ఆ మహా విపత్తులో ఒక్క టర్కీలోనే 53,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిరియాలో కూడా సుమారు 6,000 మంది మరణించారు.



## బాధిత కుటుంబాలకు ఓదార్పు

### అండగా ఉంటామన్న అమిత్ షా

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 23 : శ్రీనగర్ పహల్గామ్ బాధిత కుటుంబాలతో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్‌షా నివాళులర్పించారు. అమిత్ షా... పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు సమాచారం.

2లో

# కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం

- ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొన్న ధర్మాసనం - మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సాను భూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమో దించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేం

2లో

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్


- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, ఏప్రిల్ 23 : తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

2లో



## కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

- ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 23 : జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్ర దాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటున్నాము అని ఒవైసీ అన్నారు.

2లో

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

- ఓటు హక్కు వినియోగించుకున్న 66 మంది
- 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 23 : హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు.

# సొంత మనుషుల కోసం లిక్కర్ పాలసీ

## చంద్రబాబుపై మాజీ మంత్రి చెల్లుబోయిన విమర్శలు

అమరావతి,ఏప్రిల్ 23 : తన మనుషులకు లబ్ధి చేకూర్చటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ పాలసీనే మార్చారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ విమర్శించారు. దీని వల్ల సంవత్సరానికి 1100 కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో 5500 కోట్లు- ఖజానాకు నష్ట వచ్చిందని తెలిపారు. చంద్రబాబుకు విచారణ ఎదుర్కొనే ధైర్యం లేదు.. ఎప్పుడూ కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుంటారని ఆరోపించారు. ఇక, లిక్కర్ స్కామ్ అనేది డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని మాజీ మంత్రి వేణు గోపాలకృష్ణ వ్యాఖ్యానించారు. అయితే, సీఎం చంద్రబాబు గతంలోనే డీస్టిలరీలకు పెట్టించి లబ్ధి పొందారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు పేర్కొన్నారు. విశాఖ డీస్టిలరీలకు, మాజీ మంత్రి యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు చెందిన డీస్టిలరీలు ఈ కోవకు చెందినవే అని తెలిపారు. ఈ విషయం ప్రజలకు తెలియదని చంద్రబాబు అనుకుంటున్నారు.. ఇక, రాష్ట్రంలో ప్రతి రోజు అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. కానీ, ఈ ప్రభుత్వ ఎక్కడా స్పందించడం లేదని ఆరోపించారు. గతంలోనే టీ-డీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 43 వేల బెల్ట్ షాపులు ఉన్నాయి.. 4,300 పర్మిట్ రూములు ఉండేవి.. దీంతో రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ గా చంద్రబాబు మార్చేశారని విమర్శించారు.

# బట్టతలకు మందంటూ ప్రచారం

**- భారీగా తరలివచ్చిన బట్టతల బాధితులు**

**- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,ఏప్రిల్ 23: హైదరాబాద్ ఉప్పల్‌లో బట్టతల మందు కోసం బాధితులు క్యూ కట్టారు. ఉప్పల్ బాగాయత్‌లో ఏర్పాటు చేసిన శిబిరం.. వేలాది మంది బట్టతల బాధితులతో నిండిపోయింది. వెయ్యి రూపాయలు పెట్టి బట్టతలకు బాధితులు మందు తీసుకున్నారు. 300 ఎంట్రీ- ఫీజు.. 700 ఆయిల్ కాస్ట్ అంటూ హరీశ్ అనే వ్యక్తి భారీగా డబ్బులు వసూళ్లు చేసాడు. ఢిల్లీ నుంచి ఫ్రాంచైజ్ తీసుకొని బట్టతలకు ఆయిల్ ఇస్తామంటూ మోసానికి పాల్పడుతున్న హరీష్, వినోద్, రాజశేఖర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా బట్టతలపై వెంట్రు-కలు మొలిపిస్తానని ఓ యువకుడు పాతబస్తీలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి చెందిన వకీల్ గత కొంత కాలంగా పాతబస్తీ రామనాస్పుర రోడ్డులో కింగ్ పేరుతో కటింగ్ షాపును నిర్వహిస్తున్నాడు. నెల రోజుల నుంచి బట్టతలపై జుట్టు- మొలిపిస్తానంటూ ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున యువకులు క్యూలో నిలబడి మందు పెట్టించుకున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారింది. వకీల్ మొదట బట్టతల గుండు కొట్టి రూ.100 తీసుకొని తర్వాత జుట్టు- మొలిపించేందుకు కెమికల్‌ను బట్టతలపై రాసేవాడు. ఉన్న కాస్త జుట్టు- కూడా పోయిందంటూ ఆందోళనకు గురయ్యారు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు

మొదటిపేజీ తరువాయి



దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# ఉగ్రవాదులను ఊరికే వదలం


మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంఅండగాఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధిం చిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

హైదరాబాద్,ఏప్రిల్ 23 : తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్ మహబూబ్‌నగర్ జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.



# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు- చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు- వేసేందుకు ఏర్పాట్లు- చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు- చేశారు.

# కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

దుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

# అఘోరీకి లింగ నిర్ధారణపరీక్షలు

## న్యాయమూర్తి ఆదేశాలు

సంగారెడ్డి,ఏప్రిల్ 23 : చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఓ మహిళను మోసం చేసిన కేసులో అఘోరీని చేవెళ్ల కోర్టులో హాజరుపర్చగా.. న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు.

# మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

**- జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,ఏప్రిల్ 23 : గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

# కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

శ్రీనగర్,ఏప్రిల్ 23 : ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయా లు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు- చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు- రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు. డీజీపీతోపాటు- భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు.తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించు కుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ వేణు



మంథని (ఆకాంక్ష న్యూస్) : జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంథని మండలం గుంజపడుగు, అంగ్లూరు, మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణు జిల్లా సహకార అధికారి శ్రీమాలతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శుభ్రపర్చి ఆరబెట్టిన, 17 శాతం తేమ వచ్చిన ధాన్యాన్నే తూకం వేయాలన్నారు. అంతేగాకుండా కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు రైతుల వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, సెంటర్ నిర్వాహకులు, రైతులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట ఏడిఏ అంజని, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ కుమారస్వామి, సహకార శాఖ అధికారి బి నరేష్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చిన్నఓదాలలో మెగా వైద్య శిబిరం



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో బుధవారం చిన్నఓదాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో గుండె సంబంధిత ఈసీజీ, బిపి, మధుమేహ, రక్త, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు, కుదుడుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్, వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరిశ్రీను, వైద్యులు చరణ్, పి అనీష్, కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు

# రబీ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వంతో మిల్లర్లు భాగస్వామ్యం కావాలి

**- రైతాంగం కోసం పెద్దమనస్సుతో మనస్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలి..**

**- కనీస మద్దతు ధరకు కట్టుబడి వుండాలి.. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు..**

**- రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు..**

**- వివిధ జిల్లాల రైస్ మిల్లర్ల సమావేశంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్**




ఏలూరు,(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 23 : రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్రంలోని పలు జిల్లాల రైస్ మిల్లర్ల ప్రతి నిధులు, ఎగుమతి దారులతో రబీ ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్ సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకు మించి రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విషయంలో రైతులకు మంచిచేసేందుకు నిజాయితీగా పనిచేస్తున్నా మన్నారు. ఈ సమయంలో రబీ ధాన్యం కొనుగోలులో బాధ్యతగా పనిచేస్తున్న ప్రభుత్వం తో రైస్ మిల్లర్లు కూడా భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అంతిమంగా రైతాంగం కోసం పెద్దమనస్సుతో మనస్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలని కోరారు. ఈ విషయం లో ఎటువంటి సహకారం అవసర మైనా అందిస్తామన్నారు. క్షేత్రస్థాయి, జిల్లాలో ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రైతులకు మేలు జరిగేలా చురుకుగా కనీస మద్దతు ధరకు ధాన్యం సేకరించాలని కోరారు. రానున్న వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని రైతులనుంచి ధాన్యం కొనుగోలును ముమ్మరం చేయాలన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోను చేయనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అదే విధంగా రబీ ధాన్యం కొనుగోలు విషయంలో కూడా ప్రణాళిక బద్ధంగా వెళ్లాలన్నారు. గోనె సంచుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ప్రత్యమ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు టార్గెట్ విషయంలో ఎటువంటి అపోహాలకు తావివ్వరాదన్నారు. ధాన్యం కొనుగోలులో కనీస మద్దతు ధరకు కట్టుబడి వుండాలని, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

# భూ భారతి చట్టం పై సందేహాల నివృత్తికి కృషి

## -పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులు, ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్దనిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో భూ భారతి చట్టంలోని అంశాలను రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏద్దైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. పిఓటి, ఎల్ టి ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , రూ. 100 అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని, కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారన్నారు. స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్ట సమర్పించాలన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువులోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ రూ. 300ల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంథని డిపోలో పల్లె వెలుగు బస్సులను పెంచాలి




మంథని (ఆకాంక్ష న్యూస్) : మంథని డిపో పరిధిలో పల్లె వెలుగు బస్సులను పెంచాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూఎఫ్) అధ్యక్షుడు పల్లెర్ల ఆంజనేయులు అధ్యక్షత మంథని డిపో మూడొవ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు తెప్పించాలన్నారు. అన్ని రకాల స్పేర్ పార్ట్స్ ని సరిపోయే విధంగా తెప్పించడంతోపాటు బస్సుల కండిషన్స్ మెరుగుపరచాలని, డిపో మేనేజర్ కార్యాలయం నందు ఖాళీగా ఉన్న అకౌంటెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మహాసభ ఆమోదించిన తీర్మానాల సాధన కోసం కమిటీ పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. నూతన కమిటీకి సిఐటియు తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అదేవిధంగా లేబర్ కోడ్ ల రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు మే 20న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను ఆర్టీసీలో సమర్థవంతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రంగుల జెండా బోనస్ ఇస్తా అని చెప్పి బోగస్ చేసింది

**- కేసీఆర్ నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకున్నాం**

**- సింగరేణిని ఆగం చేసిందే ఎర్రజెండా పార్టీ**

**- రానున్న ఎన్నికల్లో టీబీజీకేస్ యూనియన్ ను గెలిపించుకోవాలి**

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత**

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : సింగరేణి కార్మికులకు బోనస్ ఇస్తానని చెప్పి మూడు రంగుల జెండా బోగస్ చేసిందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కవిత పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం గుర్తింపు యూనియన్ గా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిందని అన్నారు. అలాగే దసరాకు కార్మికులకు ఇచ్చే బోనస్ విషయంలో రాజీ లేకుండా కార్మికులకు చెల్లించాల్సిన మొత్తం బోనసులను చెల్లించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పదవిలో ఉన్నా లేకున్నా ఎప్పుడు కూడా సింగరేణి కార్మికులు సంతోషంగా ఉండాలని కోరుకునేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఇప్పటికే సింగరేణిలో మూడు రంగుల జెండా కార్మికులకు మూడు నామాలు పెడుతుందని విమర్శించారు. అసలు సింగరేణి ఆగం చేసిందే ఎర్రజెండా పార్టీ అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించుకోవాలని యూనియన్ లో యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇచ్చి కొత్త వారికి అవకాశం కల్పించాలన్నారు. సింగరేణి కాల్ ఇండియా మెడలు వంచి ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని తెలిపారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం సమయంలో సింగరేణి కార్మికులు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణి ప్రైవేట్ పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. అలాగే సింగరేణిలో వచ్చిన లాభాల వాటాను కార్మికులకు చెల్లించకుండా ప్రభుత్వం మోసం చేసిందని కవిత ఆరోపించారు.





# తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఉచిత హామీలను ఇచ్చి నెరవేర్చకుండా మీనమేషాలు
### - తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకం
### - కలకాలం గుర్తుండి పోయేలా రజతోత్సవ సభ
### - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ ఉద్యమంలో పెద్దపల్లి జిల్లా రామగుండం కీలకంగా పనిచేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. జిల్లాలో ని గోదావరిఖని లో గురువారం పర్యటించిన ఎమ్మెల్సీ కవిత.. టి బి జీ కే ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 160 నుంచి 170 పార్టీ వచ్చి పోయాయని.. కానీ 25 ఏండ్లుగా నిలబడ్డ ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల గుండె చప్పుడైందని తెలిపారు. ప్రతి ఒక్కరితోనూ బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకుందని.. తెలంగాణ ప్రజలతో పార్టీది పేగుబంధమని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అవహేళన చేసిన వారికి కూడా గులాబీ జెండా రక్షణగా ఉందని అన్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే నంబర్‌వన్‌గా నిలిపామని గుర్తుచేశారు.గులాబీ జెండా 25 ఏండ్ల చరిత్రను యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటుందని కల్వకుంట్ల కవిత అన్నారు. ఏడాది పాటు బీఆర్ఎస్ పార్టీ వేడుకలు చేస్తామని తెలిపారు. ప్రతి ఏటా ప్లీనరీలు జరుపుకుంటున్నా.. ఈ రజతోత్సవ సభ ప్రత్యేకమైందని తెలిపారు. గత 25 ఏళ్లుగా ఉద్యమ, బీఆర్ఎస్ పాలనా కాలాన్ని ప్రజలంతా నెమరేసుకునేలా ఈ సభ ఉండబోతుందని చెప్పారు. ఈ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతిఒక్కరూ వరంగల్ సభకు రావాలన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా, తెలంగాణ కుంభమేళాగా సభ జరగనుందని చెప్పారు.కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం చేయాలంటే రైతులు భయపడే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు వడ్లు తడిసి, మామిడికాయలు రాలి రైతులు నష్టపోతుంటే ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలకు రైతులు నష్టపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం అందజేశామని గుర్తుచేశారు. మరి కాంగ్రెస్ పార్టీ రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని.. ఆ పరీక్షను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కేసీఆర్ జీవో 55 తెస్తే.. కాంగ్రెస్ జీవో 29 తీసుకొచ్చి యువకుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. స్థానికత కోసమే తెలంగాణ పోరాటం జరిగితే.. కాంగ్రెస్ మళ్లీ నాన్ లోకల్ తీసుకొస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఇచ్చిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ల నుంచి 50 వేల ఉద్యోగాలిచ్చి తామేదో కొత్తగా చేసినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని విమర్శించారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థులను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. జిల్లాకో పెట్రోల్ బంక్‌తో వచ్చే లాభమేమీ లేదని వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు జై తెలంగాణ అనలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ వచ్చాక కూడా జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి ఉండటం, మంత్రివర్గం ఉండటం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. జై సోనియమ్మ అనుడే తప్ప జై తెలంగాణ వాళ్ల నోటిలోనుంచి రాదని విమర్శించారు. ఆ మాట రానంతసేపు వాళ్లు తెలంగాణ గురించి ఆలోచించరని అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లాభాల వాటాలో సగం డబ్బులు ఇచ్చి కార్మికులను మోసం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు చెరో 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. వాళ్లను చూస్తుంటే ఇంటిపనికైనా, ఒంటిపనికైనా మనోడు ఒక్కడు ఉండాలని అనిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్

పిఠాపురం **(ఆకాంక్ష న్యూస్)** : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ఈనెల 25న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్ ను పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని అవసరమైన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి, డ్వామా పీడీ, కాకినాడ ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. యు.కొత్తపల్లి గ్రామంలో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రథాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళల విద్యార్థులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏర్పాటులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బటర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర, గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రతిష్టంగా బారికేడ్లను ఏర్పాటు చేయాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్ శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్.. ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి ఫలితాల్లో బంటుమిల్లి సెయింట్ జాన్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




(ఆకాంక్ష న్యూస్) ఏప్రిల్ 23బంటుమిల్లి : స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి ఫలితాల్లో సెయింట్ జాన్స్ ప్రభంజనం. ఈరోజు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో బంటుమిల్లి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మార్కుల ప్రభంజనం సృష్టించింది. మండల నియోజకవర్గ స్థాయిలో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నారని , 593 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన దగురి రామ్ చరణ్ , 592 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన షేక్ సఫియా రోషన్ , 592 మార్కులతో భీమనాతి శ్రీవల్లి , బోధన వెంకటలక్ష్మి తేజస్విని తృతీయ స్థానాలు సాధించారని , 590 మార్కులతో దగురి జాహ్నవి .పాఠశాల నుంచి హాజరైన విద్యార్థులు 116 ఉత్తీర్ణులైన విద్యార్థులు 116 100 శాతం పాస్ సాధించారని 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 65 మంది అని , 590 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఐదుగురిని , 580 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 11 మందిని , 550 పైగా మార్పులు సాధించిన విద్యార్థులు 30 మందిని , ఫస్ట్ క్లాస్ వచ్చిన వాళ్ళు 110 మంది విద్యార్థులని , .సెకండ్ క్లాస్ వచ్చిన వాళ్ళ 5 గురు విద్యార్థులని , థర్డ్ క్లాస్ వచ్చిన వాళు ళ ఒక్కరిని ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ , హెడ్మాస్టర్ ఝాన్సీ సాబు అభినందించారు.

# ఎస్.ఎస్ .సి ఫలితాలలో వికాస్ రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల విజయకేతనం




(ఆకాంక్ష న్యూస్)గుడివాడ, ఏప్రిల్ 23:వికాస్ రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ పుట్టి. రామచంద్ర శేఖర్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మ్రోగించారని 571 మార్కులతో ప్రథమ స్థానం సాదించిన చందల నాగ రిషికా, 570 మార్కు లతో ద్వితీయ స్థానం సాధించిన అబ్దుల్ హమదున్నిసా, 568 మార్కులతో తృతీయ స్థానం సాధించిన గుంటూరు భావన గాయత్రి. విద్యార్థులలో 500 పైబడి మార్కులు సాధించి మా వికాస్ రెయిన్బో స్కూల్ విజయానికి కారకు లైనందుకు వారికి మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఇంతటి ఘనవిజయానికి దోహదపడిన మా విద్యార్థిని , విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ పుట్టి. రామచంద్రశేఖర్ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ పుస్తకదినోత్సవము



(ఆకాంక్ష న్యూస్)ఏప్రిల్ 23 (గుడివాడ):స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ ప్రపంచ పుస్తక దినోత్సవం అనేది మనం పుస్తకాల పట్ల మరింత శ్రద్ధ చూపి, చదవడంద్వారా తెలివైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు మాట్లాడుతూ, విద్యార్థులు కలిసి పుస్తకాలు చదవడం, గ్రంథాలయాలను సందర్శించడం మరియు పుస్తకాలపై చర్చలు జరపడం ద్వారా వివిధ అంశాలపై వారి జ్ఞానాన్ని మెరుగుపరచుకోవడానికి క్రమం తప్పకుండా లైబ్రరీని సందర్శించాలని తెలిపారు. బి.ఎస్.ఎస్. పద్మజ,ఎ.ఎన్. ఆర్. కళాశాల వైస్-ప్రిన్సిపాల్ అండ్ గ్రంథాలయాధికారిణి విద్యార్థులు పుస్తకాలు,వార్త పత్రికలు చదువుకునే అలవాటు నిత్యం కొనసాగించాలని అప్పుడే వారు మిగతా విద్యార్థుల కంటె జ్ఞాన సముపార్జనలో మెరుగుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా "ఏఎన్ఆర్హౌరీడర్స్ క్లబ్" హౌఅద్వర్యంలో ప్రతిరోజు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.ఈ పోటీలలో జె.జి. ప్రసన్న,ఎస్.కె ఫర్హానా బి.కాం.,పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, ఎం.ఎస్.సి., కె. భార్గవి ఎం.బి.ఎ., విజేతలుగా నిలిచారు. విజేతలను కళాశాల ప్రెసిడెంట్ ఎల్. ఆర్. కే. ప్రసాద్,హౌకళాశాల సెక్రెటరీహౌఅండ్ హౌకరస్పాండెంట్ కె. ఎస్. అప్పారావు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు

## - సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు
## - పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు
## - బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి

(ఆకాంక్ష న్యూస్)



శ్రీనగర్, ఏప్రిల్23 : జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికిపోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి. కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ దారుణం చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపం నుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగర్‌కు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# ఇక పాకిస్థాన్ ఖేల్ ఖతం...?

## సంచలన నిర్ణయం దిశగా ప్రధాని మోదీ...!

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, జమ్మూకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రమూకలు జరిపిన ఘాతుకానికి దేశం ఉలిక్కిపడింది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమానికి అభం శుభం తెలియని 28 మంది పర్యాటకులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన టెర్రరిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న భద్రతా బలగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఉగ్రమూకల కోసం వేట మొదలు పెట్టాయి. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ ఈ ఘటనను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఘటనను అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే పహల్గాం చేరుకున్న భారత హోం మంత్రి అమిత్ షా.. మృతదేహాలకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి ఓదార్చారు. అయితే ఉగ్రమూకలు జరిపిన ఈ దాడిపై ప్రధాని మోదీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉత్కంఠంగా మారింది. అతి త్వరలోనే ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకుంటారని భద్రతా బలగాలతోపాటు దేశ ప్రజలు భావిస్తున్నారు. గతంలో 2016లో భారత సైనిక స్థావరంపై ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఆ ఘటనకు ప్రతీకారంగా ప్రధాని మోదీ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ ప్రకటించారు. ఉరి సర్జికల్ స్ట్రైక్ 2016లో పాక్ ఆక్రమిత కశ్మీర్ లో భారత సైన్యం చేసిన ఒక సైనిక చర్య. ఇది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది. 2016 సెప్టెంబర్ లో ఉరిలో భారత సైనిక శిబిరంపై ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ దాడి జరిగింది. మళ్లీ అలాంటి సర్జికల్ స్ట్రైక్ కు ప్రధాని మోదీ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. అదే కానీ జరిగితే పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రమూకలను ఏరి పారేయవచ్చని కాశ్మీర్ కు చెందిన మాజీ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. పహల్గాం దాడి అనంతరం పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ పైనా కేంద్రం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాశ్మీర్, పీఓకే ప్రాంతంలో ఉగ్రవాదుల ఏరివేతకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాశ్మీర్ పరిస్థితులను ప్రధానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ వివరించారు. మరోవైపు త్రివిధ దళాధిపతులతో రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం కేంద్ర కేబినేట్ కీలక భేటీ నిర్వహించనుంది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ సంచలన నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

# ఉగ్రదాడిలో వైమానిక దళ సభ్యుడు మృతి

## తేజ్ హైల్యాంగ్‌గా గుర్తింపు - అరుచాల్ సిఎం పెమా ఖండూ సంతాపం

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 23 : పహల్గామ్ దాడిలో మరో భారత వైమానిక దళ సభ్యుడు కార్పోరల్ తేజ్ హైల్యాంగ్ (30) చనిపోయాడు. సెలవుల్లో భార్యతో కలిసి కాశ్మీర్‌లోని పహల్గామ్ వెళ్లాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో భార్యతో కలిసి విహరిస్తుండగా ఒక్కసారిగా ఉగ్రవాదులు తెగబడ్డారు. ఈ దాడిలో అరుణాచల్ ప్రదేశ్‌లోని జిరోల్‌లోని తాజాంగ్ గ్రామానికి తేజ్ హైల్యాంగ్ ప్రాణాలు వదిలారు. ప్రస్తుతం ఆయన శ్రీనగర్‌లోని భారత వైమానిక దళ స్థావరంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.

తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు సంతాపం తెలిపారు. తేజ్ హైల్యాంగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు- చెప్పారు. భార్యతో ఉండగా ఉగ్రవాదులు ప్రాణాలు తీయడం విచారకరమన్నారు. దేశం కోసం ధైర్యంగా, గౌరవంగా సేవ చేశారని గుర్తుచేశారు. ఈ మరణవార్త కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. దు:ఖ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. ఓదార్పు ఇవ్వాలని కోరారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు- సమాచారం. 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు తెలుస్తోంది. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా కాదా అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# లష్కరే తోయిబాకు కొత్త ముసుగు

## - ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏర్పాటు వెనక పాక్ హస్తం
## - తాజా దాడితో మరోమారు టిఆర్ఎఫ్ దుశ్చర్య

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 23 : పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' కొత్తగా ఏర్పాటైందే. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఈ సంస్థ ఏర్పడింది. తొలుత ఆన్‌లైన్‌లో ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేది. ఆ తరువాత 6 నెలల్లోగా లష్కరే తోయిబా వంటి పలు ఉగ్ర సంస్థల సభ్యులను తీసుకుని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది. దీని వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐనే టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని నిఘా వర్గాల

సమాచారం. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించడానికి ఈ టీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేయించినట్లు చెబుతున్నారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల కారణంగా 2018లో నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్‌ను ఆర్థిక చర్యల టాస్క్‌ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు- చర్యల్లో భాగంగా టీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేయించిందనన్న అనుమానాలు ఉన్నాయి. 2019లో ఏర్పాటైనప్పటి నుంచి టీఆర్ఎఫ్ దాడులకు దిగుతోంది. కశ్మీర్ ప్రాంతంలో ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. దీంతో 2023లో టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థల జాబితాలో భారత్ చేర్చింది. టీఆర్ఎఫ్‌ను సృష్టించింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడు కశ్మీరీ మిలిటెంటు-. శ్రీనగర్‌లో ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ, అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని 2018 జూన్ 14వ తేదీన హతమార్చడానికి కుట్ర పన్నింది సజ్జాదే.



# ఉగ్రదాడులకు నిరసనగా బిజెపి రాస్తారోకో

## - ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

పెద్దపల్లి ఏప్రిల్ 23 : జమ్మూకాశ్మీర్ ని ఆనంతనాగ్ జిల్లాలో హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానికంగా ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరిని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్ పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ నరమేధంపై క్రికెటర్ల దిగ్భ్రాంతి

## - ఉగ్రమూకలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : పహల్గాం ఉగ్రదాడిని భారత క్రికెటర్లు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సమయంలోనే ఐక్యంగా కలిసి ఉండాలని.. బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన గురించి తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యా. పర్యటకులపై దాడి అత్యంత దారుణం. బాధిత కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఇలాంటప్పుడే మనమంతా ఐక్యంగా ఉండి, మానవత్వం ప్రదర్శించాలని యువరాజ్ సింగ్ అన్నాడు. ప్రతిసారీ అమాయకులే జీవితాలను కోల్పోతున్నారు. కశ్మీర్‌లో చోటుచేసుకున్న ఘటన హృదయవిదారకంగా ఉంది. కొన్ని రోజుల కిందటే అక్కడ ఉన్నా. ఈ బాధ మరింత ఎక్కువగా ఉందని ఇర్ఫాన్ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. పహల్గాం దాడి ఘటన తీవ్రంగా బాధించింది. అమాయకమైన పర్యటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు అండగా నిలుద్దాం. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దాం అని వీరేంద్ర సెహ్వాగ్ సంతాపం తెలిపాడు. ఉగ్రదాడి వార్త వినగానే నా హృదయం విరిగిపోయింది. బాధిత కుటు-ంబసభ్యుల గురించే నా ఆలోచన. శాంతి చేకూరాలని ఆశిస్తున్నా. దేశంలో హింసకు తావులేదని కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాల కోసం మనమంతా అండగా నిలుద్దాం. ఎవరైతే ఈ దురాఘాతానికి బాధ్యులో వారు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. తప్పకుండా భారత్ స్ట్రయిక్ అవుతుందని గౌతమ్ గంభీర్ అన్నాడు.

# కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయం చేసే కుట్ర

## - వాన్స్ పర్యటనలో ఉండగా ఉగ్రదాడి
## - క్లింటన్ పర్యటన సమయంలోనూ ఇదే తరహా ఘటన

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేందుకే విదేశీ అతిథుల భారత పర్యటనలో ఉండగానే ఉగ్రవాదులు దాడులు చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండటం.. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ భారత్‌లో పర్యటన కొనసాగుతున్న సమయంలో పహల్గాం దాడి జరగడం గమనార్హం. అయితే, ఇలాంటి ఘటన సుమారు పాతికేళ్ల క్రితం జరిగింది. అంటే, 20 మార్చి 2000వ సంవత్సరంలో అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు సుమారు 36 మందిని చంపేశారు. నాడు సిక్కు కమ్యూనిటీలోని వారే ఉగ్రవాదులకు టార్గెట్ అయ్యారు. వాస్తవానికి అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూఢిల్లీ పర్యటనలో ఉండగా.. అప్పుడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనేలక్ష్యంతోనే పాకిస్థాన్ ఈ దాడికి పాల్పడినట్లు-అందరు భావించారు. కాగా, నాడు ఉగ్రమూకలు భారీ తుపాకులు, రెండు సైనిక వాహనాల్లో ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడి.. ఇంటింటికీ తిరిగి తమను సైనిక సిబ్బందిగా చెప్పుకొని.. తనిఖీల నిమిత్తం పురుషులు అందరు బయటకు రావాలని ఆదేశాలు జారీ చేశారు.. ఆ తర్వాత వారందరినీ గురుద్వారా దగ్గర ఉంచి కాల్చి చంపేశారు. దీంతో భారత సైన్యమే ఆపని చేసిందన్నట్లు- అక్కడిని వారిని ఈ ఉగ్రవాదులు నమ్మించేలా నినాదాలు కూడా చేశారు. కానీ, చివరికి దర్యాప్తు సంస్థలు పాక్ ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేల్చాయి. కాగా, ఇప్పుడు.. పహల్గాంలో ఉగ్రదాడికి.. గతంలో జరిగిన ఛత్తీసింగ్‌పొర నరమేధానికి చాలా దగ్గరి సంబంధాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటు-ంబంతో కలిసి పర్యటిస్తున్నారు. మరోవైపు భారత ప్రధాని మోడీ సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఇదే సరైన సమయంగా భావించిన ఉగ్రవాదులు ఇండియన్ ఆర్మీ దుస్తుల్లో వెళ్లి పహల్గామ్‌కు వచ్చిన పర్యటకుల మతంతో పాటు ఐడీలను పరిశీలించి మరీ దాడి చేశారు. హిందువులనే టార్గెట్‌గా చేసుకుని చంపేయడం గమనార్హం.

# శ్రీనగర్ బంద్ సంపూర్ణం...

(ఆకాంక్ష న్యూస్)

శ్రీనగర్, ఏప్రిల్ 23 : జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని అందమైన కొండ ప్రాంతం పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ముందుగా పర్యాటకులను మతం గురించి అడిగిన తర్వాత వారిని కాల్చి చంపారు. చంపడానికి ముందు ఉగ్రవాదులు పర్యాటకులను కల్మాని చదవమని అడిగారు. ఉగ్రవాదుల బుల్లెట్లకు అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. భూలోక స్వర్గంగా పిలువబడే కాశ్మీర్‌లో... ఉగ్రవాదులు క్షణంలో నరకం లాంటి పరిస్థితులను సృష్టించారు. ఈ దాడికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై నిరసన తెలుపుతోంది. దాడి తర్వాత కాశ్మీరీలు దుఃఖంలో, కోపంలో ఉన్నారు.

తమ అతిథులపై చేసిన దాడికి వారు చింతిస్తున్నారు. కశ్మీరీలు ఏకమై ఈ దాడిని తీవ్ర పదజాలంతో ఖండించారు. ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఈ దుష్ట చర్యతో స్థానిక ప్రజలుగ్ర్భ్భాంతికి గురయ్యారు. ఉగ్రవాద దాడికి నిరసనగా కశ్మీర్‌లోని మసీదుల నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఖారీ మంజూర్ ఖాస్మీ కిష్త్వార్ బంద్‌కు పిలుపునిచ్చారు. మర్కాజీ షురా బుధవారం కాశ్మీర్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ దాడికి వ్యతిరేకంగా కశ్మీరీ ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ఇక్కడి ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహిస్తూ, ప్రభుత్వం ఉగ్రవాదులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ నుంచి మొత్తం కశ్మీర్ ప్రాంతం వరకు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. మసీదుల ఇమామ్‌లు లౌడ్‌స్పీకర్ల ద్వారా ఉగ్రవాదులు ఇస్లాం, కశ్మీరులకు శత్రువులు అని ప్రకటిస్తున్నారు. మంగళవారం దాడి తర్వాత దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు బుధవారం కాశ్మీర్ బంద్ పాటించాలని కశ్మీర్‌లోని చాలా మసీదుల నుంచి విజ్ఞప్తి వచ్చింది. కిష్త్వార్‌లోని మసీదు నుంచి "పహల్గామ్‌లో జరిగిన హృదయ విదారక సంఘటనలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదం పేరుతో ప్రజలు చంపబడ్డారు. మొత్తం ఇస్లామియా దీనిని తీవ్రంగా ఖండిస్తుంది. దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దోషులు ఎవరైనా వారిని కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి నిరసనగా కిష్త్వార్ బుధవారం బంద్ పాటించనున్నామని ప్రకటించింది.

**ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్**

"ముందుగా మేము భారతదేశ నివాసులం, తరువాత కాశ్మీరీలం." మంగళవారం రాత్రి జరిగిన దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించేందుకు అనంత్‌నాగ్, పహల్గామ్, కుప్వారా, బారాముల్లా, బండిపోరా, పుల్వామా, బుద్గామ్, షోపియన్, శ్రీనగర్‌లలో కొవ్వొత్తుల ర్యాలీలు జరిగాయి. అంతేకాదు ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పహల్గామ్ స్థానికులు కొవ్వొత్తుల మార్చ్ నిర్వహించారు. ఈరోజు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని పిరికి చర్య అని.. మేము తీవ్రంగా ఖండిస్తున్నాము" అని అన్నారు. ముందుగా మేము భారతదేశ నివాసులం, తరువాత కాశ్మీరీలం" అని స్థానికులు చెబుతున్నారు.

### జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై దాడి

# పిరికిపంద ఉగ్రవాద దాడి

**• కె కె సి రాష్ట్ర అధికార ప్రతినిధి బాబి**



అమలాపురం , **(ఆకాంక్ష న్యూస్)** :- జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద ఉగ్రవాద దాడి అత్యంత ఖండించదగినది , సిగ్గుచేటు చర్య అని కె కె సి రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి పేర్కొన్నారు . బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరాయుధులైన అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం ఇది. ఈ పిరికిపంద చర్య పూర్తిగా ఆమోదయోగ్యం కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఐక్యంగా ఉంది . ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను,ఆ సర్వేశ్వరుడు మరణించిన వారి ఆత్మలకు శాంతిని ప్రసాదించాలని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుళ్ళను ప్రార్థిస్తున్నానన్నారు .

# రక్తదానం చేద్దాం -మరొకరి ప్రాణాలు కాపాడుదాం

**• రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం**

**• రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్**

కాజులూరు, **(ఆకాంక్ష న్యూస్)**:- అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్ర మైన కాజులూరు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన అధికారులను , ఇతర రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. రక్త సేకరణ కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రెడ్ క్రాస్ సంస్థ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో అధికారులు , కూటమి నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



జగ్గంపేట **(ఆకాంక్ష న్యూస్)** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ లో కి చెందిన గిరెడ్డి భాను గారి చిన్న కుమారుడు సన్నీ వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, నాయుడు,రాజనాల శ్రీను, అప్పలరాజు, మారిశెట్టి బద్రం,మొగిలి గంగాధర్, కాయల మణికంత, గోకేడ ప్రసాద్, సూరపురెడ్డి నరేష్, గంధం శ్రీను, అడబాల వీరబాబు, గుంటముక్కల చిన్న,కొలమూరి బుజ్జి, కొలమూరు భద్ర, వీరబాబు మాస్టర్ ఇతరులు పాల్గొన్నారు

# జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్

**• జగ్గంపేట నియోజకవర్గం ఎక్కువమంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించాలని ఈ ప్రయత్నం చేస్తున్నాము.**

**• ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 23**(ఆకాంక్ష న్యూస్)** : స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించడం జరిగిందని అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నమని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్ కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని 349 మంది ఈ కోచింగ్ సెంటర్ కి హాజరై ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్ కు రాష్ట్రంలోనే బెస్ట్ పేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టి ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్సీ కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నెహ్రూ. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్ గా తీసుకుని ఆరుసార్లు స్కూల్ కి వెళ్ళానని ఈరోజు 100% టెన్త్ క్లాస్ లో పాస్ అయ్యారని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురలీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలంక గ్రామ పంచాయతీ కి మంజూరైన నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు, జ్యోతుల నవీన్



జగ్గంపేట**(ఆకాంక్ష న్యూస్)** కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 23 :స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వంగ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల మంజూరు చేసింది. అందులో భాగంగా కిర్లంపూడి మండలం వేలంక గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా టాక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు గ్రామ పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టాక్టర్లు మంజూరు చేస్తున్నారని ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందేనని ఇప్పటివరకు చిన్న వాహనాల్లో మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా అవి శుభ్రంగా ఉండటంతోపాటు ఏరోజుకారోజు గ్రామంలోని చెత్తను తరలించేందుకు దోహదపడనున్నాయి. ప్రజారోగ్యం కోసం కుటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగిందని జ్యోతుల నవీన్ తెలియజేశారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న పవర్ టిల్లర్ ను లబ్ధిదారుడు చిట్నీడి వీరబాబు కు అందించిన జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, వేలంక సర్పంచ్ రాయుడు బాబురావు, గండే చెల్లారావు, ఇంటి చెల్లబాబు, బేతాళ వీరబాబు, యర్రంశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ చూపించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

జగ్గంపేట **(ఆకాంక్ష న్యూస్)** జగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024 -2025 సంవత్సరము పదో తరగతి ఫలితాల్లో ప్రతిభను చూపించుకున్న ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్నదేవుల శామ్యూల్ రాజ్ 579 మార్కులతో స్కూల్ ఫస్ట్ తో నిలిచారు చెరుకూరి పవన్ 562 మార్కులతో సెకండ్ రాంక్ నిలిచారు లక్కమల నందిని 549 మార్కులతో థర్డ్ ర్యాంక్ తో నిలిచారు ప్రధానోపాధ్యాయులు గౌరవ డాక్టరేట్ టీవీఎస్ రంగారావు మాట్లాడుతూ 500 పైగా పదిమంది విద్యార్థులు ఉత్తీర్ మార్కులు సాధించారు 550 పైగా నలుగురు నిలిచారు ఈ సందర్భంగా తెలుగు నాడు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు నామల కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మెరుగైన విద్యార్థులు వారు ప్రైవేట్ విద్యార్థులతో సమానంగా పరుగులు పెడుతూ విలువలతో కూడిన విద్యను అందించడమే ఉపాధ్యాయుడు లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఉంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో కూడా మెరుగైన విద్య అందుతుందని తెలిపారు అలాగే ఇంతటి ఘనతను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారి శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట, ఏప్రిల్ 23 : వత్సవాయి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న అనంతరం ఆ బిల్స్ ను శాసనసభ్యులు సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఈరోజు వారి గ్రామాలలో డబ్బాకు పల్లిలి గ్రామానికి చెందిన బాలు దుర్గ 40,000. మల్లె బోయిన కుటుంబరావు 21,000 తాళ్లూరు, మాచినేనిపాలెం గ్రామాలకి చెందిన సాధినేని రామకృష్ణ 50,097, పరస ఉష 20,000. ఎర్నేటి వాణి 20,000. దర్శనాల నాగమణి 40,700. ప్రసాదపు ఆదిలక్ష్మి 20,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు చేతుల మీదుగా అందజేశారు.

# ఆరోగ్యం

## గుండెను కాపాడే 4 నేచురల్ డ్రింక్స్.. వీటిని తాగితే స్ట్రోక్ ప్రమాదం తగ్గిపోతుందట!



ఇటీవల కాలంలో ముఖ్యంగా కరోనా తర్వాత ఉన్నట్లుండి సెడన్ గా గుండెపోటుతో వ్యక్తులు చనిపోతున్న అనేక వీడియోలను సోషల్ మీడియాలో చూసే ఉంటారు. సామన్యుడు, సెలబ్రిటీలు వాళ్లు వీళ్లు అని తేడా లేదు హార్ట్ స్ట్రోక్ అందరినీ వెంటాడుతుంది. చాలామంది ప్రముఖ సెలబ్రిటీలు కూడా ఇటీవల కాలంలో స్ట్రోక్ తో లేదా గుండె సంబంధిత వ్యాధులతో మరణించిన విషయం తెలిసిందే. ఇక, మనందరి ఫేవరెట్ దేశమైన అమెరికాలో మరణాలకు ప్రాధాన కారణాల్లో స్ట్రోక్ ఒకటి. అయితే మన లైఫ్ స్టైయిల్ లో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకుంటే స్ట్రోక్ మనకు వచ్చే ప్రమాదం తగ్గిపోతుంది. అయితే 4 నేచురల్ డ్రింక్స్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించగలవని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

దానిమ్మ రసం దానిమ్మ పండు కేవలం రుచికరమైనది మాత్రమే కాకుండా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కలిగిన నిధి లాంటిది. దానిమ్మ రసం రక్త నాళాలను వెడల్పు చేయడంలో సహాయపడుతుంది..తద్వారా మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. మెరుగైన రక్త ప్రసరణ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దానిమ్మ రసంలోని యాంటీఆక్సిడెంట్లు ధమనులలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడతాయి. ధమనులలో అడ్డంకులు ఏర్పడటం ఇస్కీమిక్ స్ట్రోక్‌కు ప్రధాన కారణం. కొన్ని అధ్యయనాల ప్రకారం క్రమం తప్పకుండా దానిమ్మ రసం తాగడం వల్ల సిస్టోలిక్ రక్తపోటు కొద్దిగా తగ్గుతుంది. దానిమ్మలో ఉండే పాలీఫెనాల్స్ శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట హృదయ సంబంధిత సమస్యలతో ముడిపడి ఉంటుంది. దానిమ్మ రసం తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ధమనులలో అడ్డంకులు తగ్గుతాయి.. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది కాబట్టి దానిమ్మ రసం హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. గ్రీన్ టీ గ్రీన్ టీలో ఉండే ప్రత్యేకమైన పోషకాలు స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీలో కేటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం గ్రీన్ టీ రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్తనాళాలను మరింత సాగేలా చేస్తుంది, రక్త ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. మెరుగైన రక్త ప్రసరణ మెదడుకు సరైన మొత్తంలో రక్తం చేరుకోవడానికి సహాయపడుతుంది, తద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ టీలోని కొన్ని సమ్మేళనాలు రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం వల్ల యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు, మంటను తగ్గించడం, రక్త ప్రసరణను మెరుగుపరచడం మరియు రక్తం గడ్డకట్టడాన్ని నివారించడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బీట్ రూస్ జ్యూస్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడంలో బీట్ రూట్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బీట్‌రూట్ లో నైట్రేట్లు అనే ప్రత్యేకమైన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ శరీరంలోకి వెళ్ళిన తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి.. ఈ నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను శాంతంగా విశాలపరుస్తుంది. రక్తనాళాలు ఒక వెడల్పాటి రహదారిలా మారితే రక్తం సాఫీగా ప్రవహిస్తుంది.. రక్త ప్రసరణ మెరుగుపడటంతో మీ మెదడుకు కావాల్సినంత ఆక్సిజన్, పోషకాలు అందుతాయి.. తద్వారా స్ట్రోక్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బెర్రీ స్మూతీస్ ఇవి కేవలం మీ నాలుకకు రుచినివ్వడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్, రాస్ప్‌బెర్రీస్ వంటి రంగురంగుల బెర్రీలు ఫ్లేవనాయిడ్స్ అనే అద్భుతమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఈ ఫ్లేవనాయిడ్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి మీ శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి, తద్వారా మీ గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతేకాదు ఈ ఫ్లేవనాయిడ్స్ మీ రక్తనాళాలు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి తోడ్పడతాయి. బెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఈ ఒత్తిడి రక్తనాళాలను దెబ్బతీస్తుంది ,స్ట్రోక్‌కు దారితీసే అవకాశం ఉంది. కాబట్టి బెర్రీ స్మూతీస్ తాగడం ద్వారా మీరు మీ రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

## ఈ పొంగలి తింటే చెక్కెర పొంగలిని కూడా మర్చిపోతారు



పొంగలి అంటేనే చాలా మందికి నోట్లో నీళ్లు ఊరుతుంటాయి. ఇది సాధారణంగా పండుగల సందర్భంగా ఎక్కువగా వండే వంటకం అయినా, కొందరికి ఇది బ్రేక్‌ఫాస్ట్ ఫేవరెట్ కూడా! కానీ చాలామందికి ఇంట్లో చేసుకునేటప్పుడు పండగలకు చేసినప్పుడు రుచి రాదు. అలాంటి వారికి ఒక సింపుల్ టిప్. ఏంటంటే ఈసారి కట్టె పొంగలి ఈ స్పెషల్ పద్ధతిలో తయారు చేసి చూడండి. రుచిలో అసలు కాంప్రమైజ్ ఉండదు. పర్ఫెక్ట్ టెక్స్చర్, కమ్మటి తాలింపు, ప్రెషర్ కుక్కర్‌లో చాలా ఈజీగా రెడీ అవుతుంది. అందుకే ఈ స్టోరీలో కట్టే పొంగలి ఎలా చేసుకోవాలి, దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? టిప్స్ ఏంటి అనేది తెలుసుకుందాం.

కట్టే పొంగలి తయారీకి కావాల్సిన పదార్థాలు: పెసరపప్పు - 1 కప్పు బియ్యం - 1 కప్పు నెయ్యి -ట కప్పు వెన్న (బటర్) -ట కప్పు మిరియాలు - 1 టేబుల్ స్పూన్ అల్లం తురుము - 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర -వా టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి - 8 (నరికి పెట్టుకోవాలి) ఎండుమిర్చి - 4 జీడిపప్పు -వా కప్పు కరివేపాకు - కొన్ని ఆకులు ఇంగువ -ట టీ స్పూన్ ఉప్పు - రుచికి సరిపడా నీరు - సుమారు 6 కప్పులు (వాడిన కప్పు ప్రమాణంతో)

స్పెషల్ కట్టే పొంగలితయారీ విధానం: ఈ స్పెషల్ కట్టే పొంగలి తయారు చేసుకోవడానికి ముందుగా.. ఒక పెనంలో పెసరపప్పు వేసుకోవాలి. ఆ పెసరపప్పును లో ఫ్లేమ్‌లో దోరగా వేయించుకోవాలి. పెనంలో వేసిన పప్పు లేత బంగారు వర్ణంలోకి వచ్చే వరకు వేయించుకోవాలి. ఈ సమయంలో పెసరపప్పు మంచి వాసనను ఇస్తుంది. అప్పటి వరకు దానిని వేయించుకోవాలి.


స్పెషల్ కట్టే పొంగలితయారీ విధానం: ఈ స్పెషల్ కట్టే పొంగలి తయారు చేసుకోవడానికి ముందుగా.. ఒక పెనంలో పెసరపప్పు వేసుకోవాలి. ఆ పెసరపప్పును లో ఫ్లేమ్‌లో దోరగా వేయించుకోవాలి. పెనంలో వేసిన పప్పు లేత బంగారు వర్ణంలోకి వచ్చే వరకు వేయించుకోవాలి. ఈ సమయంలో పెసరపప్పు మంచి వాసనను ఇస్తుంది. అప్పటి వరకు దానిని వేయించుకోవాలి. ఇప్పుడు మనం దోరగా వేయించుకున్న పెసరపప్పుతో బియ్యం కలిపి రెండు లేదా మూడు సార్లు నీటితో శుభ్రంగా కడిగి.. నీరును మొత్తం వడగట్టి.. పక్కన పెట్టుకోవాలి. ఇలా కడిగిన తరువాత వాటిని నానబెట్టాల్సిన అవసరం లేదు. కేవలం కడిగితే సరిపోతుంది. ఇప్పుడు ఒక ప్రెజర్ కుక్కర్ తీసుకోవాలి. అందులో వెన్న వేసుకొని, అది కరిగిన తరువాత అందులో పప్పు, బియ్యం మిశ్రమాన్ని వేయించుకోవాలి. ఈలోపు మరో పాన్‌లో నీటిని మరిగించుకోవాలి. అది మరిగిన తరువాత కుక్కర్‌లో వేయించుకున్న పప్పు, బియ్యం మిశ్రమంలో పోసుకోవాలి. ఇప్పుడు దానికి రుచికి తగినంత ఉప్పు జోడించి మూత వేసి, మూడు నుంచి నాలుగు విజిల్స్ వచ్చే వరకు మిడిల్ ఫ్లేమ్‌లో ఉడికించండి. ప్రెషర్ తగ్గిన తర్వాత మూత తీసి, అవసరమైతే కొంచెం నీరు వేసుకొని మరోసారి కలుపుకోండి.

## ఈవెనింగ్ స్నాక్స్‌లో తెలంగాణ ఫేమస్ సర్వ పిండి బెస్ట్..



ఈవెనింగ్ టైంలో టీ తాగుతూ స్నాక్స్ తినడం చాలా మందికి అలవాటు ఉంటుంది. కొందరు టీలో బిస్కెట్స్ తింటే మరికొందరు ఇంట్లో చేసుకున్న స్నాక్స్ తింటుంటారు. మరికొందరు బజ్జీలు, పకోడీలు వంటివి చేసుకొని తింటుంటారు. అలాంటి స్నాక్స్‌లో ఒకటి సర్వపిండి. ఇది తెలంగాణలో చాలా ఫేమస్. చాలా మంది ప్రజలు దీనిని ఎంతో ఇష్టంగా చేసుకొని తింటుంటారు. అలాగే దీనిని చేసుకోవడం చాలా సింపుల్. కేవలం నిమిషాల వ్యవధిలోనే దీనిని చేసుకోవచ్చు. కానీ ఇప్పుడున్న చాలా మందికి దీనిని ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో తెలంగాణలో అత్యంత ఫేమస్ అయిన సర్వపిండిని ఎలా చేసుకోవాలి, దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం. తెలంగాణ ఫేమస్ సర్వపిండి తయారీకి కావాల్సిన పదార్థాలు రెండు కప్పుల బియ్యం పిండి మూడు టేబుల్ స్పూన్ల వేయించిన పల్లీలు ఒక టేబుల్ స్పూన్ నువ్వులు ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర ఒక మీడియం సైజు ఉల్లిపాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి గుప్పెడు కొత్తిమీర తరుగు గుప్పెడు కరివేపాకు తరుగు రెండు ఇంచుల అల్లం ఎనిమిది పచ్చి మిర్చి గంట ముందు నానబెట్టిన రెండు టేబుల్ స్పూన్ పచ్చి శనగపప్పు తగినంత నీళ్లు కొంచెం నూనె రుచికి సరిపడా ఉప్పు తెలంగాణ ఫేమస్ సర్వపిండి తయారీ విధానం తెలంగాణ స్టైల్, మోస్ట్ స్పెషల్ సర్వపిండి చేసుకోవడానికి ముందుగా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో రెండు కప్పుల బియ్యం పిండి వేసుకోవాలి. ఆ పిండిలో రుచికి సరిపడా ఉప్పు వేసుకోవాలి. అలాగే మూడు టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలను వేసుకోవాలి.దీంతో పాటు ఒక టేబుల్ స్పూన్ నువ్వులు, ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర కూడా వేసుకోవాలి. ఆ తరువాత మనం ముందుగానే చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి పెట్టుకున్న ఉల్లిపాయలను కూడా వేసుకోవాలి. ఇప్పుడు గుప్పెడు కొత్తిమీర తరుగును, అలాగే గుప్పెడు కరివేపాకు తరుగును కూడా వేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఆ తరువాత ఒక మిక్సీ జార్ తీసుకొని అందులో ఎనిమిది పచ్చిమిర్చి, రెండు ఇంచుల అల్లం వేసి.. కచ్చాపచ్చాగా దంచుకోవాలి. ఆ తరువాత వాటిని ముందుగా మనం కలిపి పెట్టుకున్న మిశ్రమంలో వేసుకోవాలి. ఆ తరువాత అందులో రెండు గంటల ముందు నానబెట్టుకున్న పచ్చి శనగ పప్పును కూడా వేసుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలో కొంచెం నీళ్లు పోసి.. మరీ గట్టిగా, మరీ లూజ్‌గా లేకుండా కలుపుకోవాలి. పిండి బాగా కలిసిన తరువాత ఆ పిండిని సైజుకు తగ్గట్లుగా ఉండలుగా చేసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెనం తీసుకొని.. స్టవ్‌పై పెట్టుకోవాలి. దానిపై కొద్దిగా ఆయిల్ పూసుకొని దానిపై సర్వపిండి ఉండను పెట్టుకొని ఒక రోటీ మాదిరిగా ఒత్తుకోవాలి. ఆ తరువాత దానిపై ఆయిల్ పూసుకొని.. పై నుంచి మూత పెట్టి కప్పెయ్యాలి. ఒక పది నిమిషాల తరువాత రెండు వైపులా దానిని కాల్చుకుంటే తెలంగాణ ఫేమస్ సర్వపిండి సిద్ధమైనట్లే.

## కాకరకాయను ఇలా వండుకొని తింటే ఆరోగ్యానికి చాలా మంచిది.. చేదు ఉండదు



కాకరకాయ పేరు వింటేనే చాలా మందికి చిరాకు వచ్చేస్తుంటుంది. ఇవి చేదుగా ఉండడంతో చాలా మంది తినడానికి ఇష్టపడరు. కూరగా చేసుకున్నప్పుడు ఈ కాకరకాయ కొంచెం చేదుగానే ఉన్నప్పటికీ.. వేపుడు చేస్తే మాత్రం ఆ రుచి అమోఘం అని చెప్పుకోవచ్చు. రుచితో పాటు ఈ కాకరకాయ వేపుడు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది.

స్టఫ్ట్ కాకరకాయ వేపుడు తయారీకి కావాల్సిన పదార్థాలు కాకరకాయలు - 500 గ్రాములు ఉల్లిపాయలు - 2 (చిన్న ముక్కలుగా తరిగినవి) ఆవనూనె - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు -వా టీస్పూన్ జీలకర్ర -వా టీస్పూన్ పసుపు -ట టీస్పూన్ ధనియాల పొడి -ట టీస్పూన్ వేయించిన సోంపు - 1 టీస్పూన్ వేయించిన జీలకర్ర -వా టీస్పూన్ ఎండుమిర్చులు - 4 (చిన్న ముక్కలుగా) ఆమ్చూర్ పొడి -వా టీస్పూన్ ఉప్పు - రుచికి తగినంత పంచదార - టీస్పూన్.

స్టఫ్ట్ కాకరకాయ వేపుడు తయారీ విధానం: కాకరకాయలను శుభ్రంగా కడిగి, ఉప్పు వేసిన నీటిలో 10 నిమిషాలు నానబెట్టి, మెల్లగా తొక్కను తీసి చిన్న ముక్కలుగా తరిగి గింజలు తొలగించండి. ఇప్పుడు ఉల్లిపాయలను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని పక్కన పెట్టుకోవాలి.

ఇప్పుడు ఒక బౌల్‌లో కాకరకాయ, ఉల్లిపాయ ముక్కలను తీసుకొని అందులో కొంచెం నీళ్లు పోసుకొని.. కొద్దిసేపు ఉడికించుకోవాలి. ఆ తరువాత వాటిని చల్లారనివ్వాలి. ఇప్పుడు బాణలిలో ఆవనూనె వేసి వేడి అయ్యాక ఆవాలు, జీలకర్ర వేయండి. అవి చిటపటలాడాకా... పసుపు వేసుకోవాలి. అనంతరం ఉడికిన కాకరకాయ మిశ్రమం వేసి మీడియం మంటపై వేయించండి. ఇప్పుడు అందులో జీలకర్ర పొడి, ధనియాల పొడి, ఎండుమిర్చి ముక్కలు వేసి బాగా కలపాలి. ఆ తరువాత తగినంత ఉప్పు, ఆమ్చూర్ పొడి వేసి చివరగా పంచదార చల్లి మరిగించాలి. అవన్నీ బాగా వేగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి సర్వ్ చేసుకోవడమే. ఈ వేపుడు రైస్, చపాతీ లేదా జవ్వరొట్టి వంటి వాటిల్లో అద్భుతంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో ఉండే మసాలా, తీపి-పులుపు బ్యాలెన్స్ కమ్మగా ఉండి ప్రతి బైట్లో రుచిగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## డిజైనర్ లుక్కుతో హీట్ పెంచిన తాప్సీ



విదేశీ ప్రియుడు, క్రీడాకారుడు మాథియాస్ బోని పెళ్లాడిన తర్వాత తాప్సీ ఎలా ఉంది? ఎక్కడ ఉంది? ఏం చేస్తోంది? అనే సందేహాలు అభిమానులకు అలానే ఉన్నాయి. అయితే పెళ్లయాక కూడా తాప్సీ ఎంత మాత్రం మారలేదు. మునుపటిలా ఎనర్జిటిక్ గా జోష్ కనబరుస్తోంది. ఎప్పటిలానే సినిమాల్లో నటిస్తోంది. నిర్మాతగా అడుగులు వేస్తోంది. మునుముందు సాధించాల్సింది చాలా ఉందని బలంగా నమ్ముతోంది. అయితే తన స్నేహితురాళ్లు అయిన లక్ష్మీ మంచు, సమంత వంటి వారితో నిరంతరం టచ్ లో ఉండే తాప్సీ పన్ను వీళ్లతో కలిసి ఏదైనా ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తుందని భావిస్తే అది అంతకంతకు ఆలస్యమవుతోంది. మరోవైపు తాప్సీ పన్ను సోషల్ మీడియాల్లో నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంది. తన లేటెస్ట్ ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి తనదైన శైలిలో సందేశాలు పంపుతోంది. తాజాగా థిక్ కాఫీ కలర్ డిజైనర్ దుస్తుల్లో కనిపించిన తాప్సీ, ఈ డ్రెస్ కలర్ గురించి థ్రిల్ అయినట్టే కనిపిస్తోంది. దీనికి కలర్ ఆఫ్ ది ఇయర్ .. జీవితాంతం చూడాలనిపించేంతగా.. అంటూ క్యాప్షన్ ని జోడించింది. ఈ ప్రత్యేకమైన డిజైనర్ లుక్ లో తాప్సీ ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇటీవల మేకోవర్ పరంగాను తాప్సీ బాగా స్లిమ్ అయింది. మునుపటి కంటే స్పెషల్ గా వేడిగా కనిపిస్తోందని అభిమానులు ఈ లుక్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే...అనుభావ్ సిన్హాతో కలిసి తన మూడో సినిమాకి పని చేయనుంది. దీనికి ముందు.. తాప్సీ మరికొన్ని చిత్రాలను పూర్తి చేసే పనిలో ఉంది. యాక్షన్ థ్రిల్లర్ గాంధారిలోను తాప్సీ నటిస్తోంది. దీనిలో కిడ్నాప్‌కి గురైన తన కూతురిని కాపాడుకునే తల్లి పాత్రలో తాప్సీ నటిస్తోంది. వో లడ్కీ హై కహాన్ అనే మరో చిత్రంలోను తాప్సీ నటించనుంది. ఈ సంవత్సరం చివర్లో ఈ సినిమా విడుదలవుతుంది. ఇందులో ప్రతీక్ గాంధీతో పాటు తాప్సీ కీలక పాత్రలో కనిపించనుంది.

## నేహా శెట్టి.. ఇంతకంటే హీటెక్కించే లుక్కుంటుందా..



సౌత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నేహా శెట్టి.. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో సునామీ సృష్టిస్తోంది. 'డీజే టిల్లు' సినిమాలో తన అందం, అభినయం, గ్లామర్ మిక్స్ చేసిన స్టైల్‌తో నేహా ఒక్కసారిగా యువత మనసు దోచుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆమెకు ఎన్నో అవకాశాలను తెచ్చిపెట్టింది. అలాంటి నేహా తాజాగా మరోసారి తన స్టన్నింగ్ లుక్‌తో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన తాజా ఫోటో షూట్ స్టిల్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. డార్క్ సీక్విన్ లెహంగాలో, స్టైలిష్ బ్లౌజ్‌తో కుర్రకారును మంత్రముగ్ధుల్ని చేస్తోంది నేహా. సూర్యకాంతి కాంతుల్లో ఆమె చర్మ సౌందర్యం మరింత గ్లో ఇచ్చేలా కనిపించగా, మేకప్, జ్యూవెలరీ, లైట్ షేడోలు అన్నీ కలసి మాజిక్‌ను చూపిస్తున్నాయి. ఈ ఫోటోలపై ఇప్పటికే సెలబ్రిటీలు, ఫ్యాన్స్ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. ఒకదానికొకటి మెరుగు అన్నట్లుగా నేహా పోస్ట్ చేసిన ప్రతి ఫోటోలో మునుపటి కంటే మరింత గ్రేస్, కాంతి కనిపిస్తోంది. ముఖ్యంగా హాఫ్ కవర్ చేసే ట్రాన్స్‌పరెంట్ దూపట్టాతో తీసిన షాట్ మాత్రం ఔరా అనిపించేలా ఉంది. ట్రెండీ లెహంగా మోడర్న్ డిజైన్‌తో, క్లాసిక్ టచ్‌తో మిక్స్ కావడం చూసి ఫ్యాషన్ లవర్స్ ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం నేహా శెట్టి టాలీవుడ్‌లో బిజీగా మారింది. గ్యాప్ తర్వాత మంచి కథలతో, గ్లామర్‌కు స్కోప్ ఉన్న పాత్రలతో వెనక్కి తిరిగి చూడకూడదనుకుంటోంది. ఇప్పటికే ఆమె నటిస్తున్న కొన్ని సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఈసారి నటనతో పాటు సోషల్ మీడియాలో తన స్టైలింగ్, ఫోటో షూట్‌లతో కూడా పాపులారిటీ పెంచుకుంటోంది.

## పాత సినిమాలనూ వదలని బాలీవుడ్



ఒకప్పుడుబాలీవుడ్ సినిమాలను చూసి సౌత్ సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు టెక్నికల్ వ్యాల్యూస్, ఇతర మేకింగ్ పరిజ్ఞానంను నేర్చుకునే వారు. కట్ చేస్తే బాలీవుడ్ సినిమా ఇండస్ట్రీ తీవ్రమైన ఒడిదొడుకుల మధ్య ఊగిసలాడుతోంది. ఎలాంటి కథలు తీస్తే అక్కడ ఆడుతాయో అర్థం కాని పరిస్థితి. పుష్ప 2 సినిమా హిందీలో దాదాపు వెయ్యి కోట్ల వసూళ్లు నమోదు చేసింది. కానీ ఇప్పటి వరకు ఏ హిందీ సినిమా ఆ స్థాయి వసూళ్లను నార్త్ ఇండియాలో రాబట్టలేక పోయింది. హిందీ ప్రేక్షకులను మెప్పించడం కోసం రకరకాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలు ఫ్లాప్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. సౌత్ సినిమాలు నార్త్ ఇండియాలో రీమేక్ అవ్వడం ఈమధ్య కాలంలో కామన్ విషయం అయింది. కొన్ని సౌత్ సినిమాల రీమేక్‌లు హిందీలో భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. అర్జున్ రెడ్డి సినిమాను కబీర్ సింగ్‌గా రీమేక్ చేసి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇంకా పలు సినిమాలు ఈమధ్య కాలంలో హిందీలో రీమేక్ అయ్యి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. సౌత్‌లో విజయాన్ని సొంతం చేసుకున్న కొన్ని సినిమాలు ఫ్లాప్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. మొత్తంగా బాలీవుడ్‌లో థియేటర్ రిలీజ్ అవుతున్న సినిమాల్లో ఎక్కువ శాతం బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతున్నాయి. ఈ క్రమంలోనే మరో సౌత్ ఇండియన్ సినిమా రీమేక్‌కి బాలీవుడ్ రెడీ అయింది. బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ ఈ మధ్య కాలంలో హీరో పాత్రల కంటే ఎక్కువగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్‌గా సినిమాల్లో కనిపిస్తున్నాడు. ఆయన తన కెరీర్ పూర్తిగా టర్న్ చేసుకున్నాడు అనుకుంటున్న సమయంలో అప్పుడప్పుడు హీరోగానూ సినిమాలు చేస్తూ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. 2016లో మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో వచ్చిన 'ఒప్పం' సినిమాను సైఫ్ అలీ ఖాన్ రీమేక్ చేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఒప్పం సినిమాలో మోహన్ లాల్ అంధుడిగా కనిపించాడు. ఇప్పుడు అదే పాత్రను సైఫ్ అలీ ఖాన్ చేయబోతున్న నేపథ్యంలో మిశ్రమ స్పందన వస్తోంది. నటనకు ఆస్కారం ఉన్న ఆ పాత్రకు సైఫ్ న్యాయం చేయగలడు. కానీ సినిమా రీమేక్ ఏ మేరకు ఫలితం సాధిస్తుంది అనేది నమ్మకంగా చెప్పలేమని అంటున్నారు. పదేళ్ల క్రితం వచ్చిన ఒప్పం సినిమా అప్పట్లో కమర్షియల్‌గా పర్వాలేదు అన్నట్లుగా నిలిచింది. మోహన్ లాల్ స్టార్‌డం కారణంగా జనాల్లోకి వెళ్లింది. ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో రూపొందిన ఒప్పం సినిమాను ఇప్పుడు అదే దర్శకుడు హిందీలో రీమేక్ చేయబోతున్నాడు.

## అనుపమని పట్టించుకోరేంటి..?



అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/ 2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com